నేడు కరెంటు ఉండని ప్రాంతాలు

కీసర: అహ్మద్‌గూడ 33/11 కేవీ విద్యుత్ ఫీడర్ మరమ్మతుల కారణంగా బుధవారం ఉదయం 11 నుంచి మధ్యాహ్నం 1 వరకు రాంపల్లి సబ్‌స్టేషన్ పరిధిలో విద్యుత్ అంతరాయం ఉంటుందని, అదేవిధంగా 33/11 కేవీ భోగారం విద్యుత్ ఫీడర్ మరమ్మతుల కారణంగా మధ్యాహ్నం 2 గంటల నుంచి సాయంత్రం 5 గంటల వరకు భోగారం, సబ్‌స్టేషన్ పరిధిలో విద్యుత్ అంతరాయం ఉంటుందని, ఈ విషయాన్ని వినియోగదారులు గమనించాలని విద్యుత్ ఏఈ మురళీకృష్ణ తెలిపారు.

నాగారం మున్సిపాలిటీలో..

నాగారం మున్సిపాలిటీ పరిధిలోని 11కేవీ శిల్పానగర్ విద్యుత్ ఫీడర్ మరమ్మతుల కారణంగా ఉదయం 11 గంటల నుంచి మధ్యాహ్నం 1 గంట వరకు శిల్పానగర్, మోడీ అపార్ట్‌మెంట్స్, లోటస్‌కాలనీ, శివసాయికాలనీ, సత్యనారాయణకాలనీ, బీబీసీ కాలనీ, సాయి వెంకటాద్రి నగర్‌కాలనీ, అన్నపూర్ణ ఎన్‌క్లేవ్, బాల్‌రెడ్డినగర్, మల్లిఖార్జుననగర్ కాలనీలో, 11 కేవీ బాపురెడ్డి కాలనీ ఫీడర్‌లో మరమ్మతుల కారణంగా మధ్యాహ్నం 3 గంటల నుంచి సాయంత్రం 5 వరకు శిల్పానగర్, మోడీ అపార్ట్‌మెంట్, లావణ్య ఎన్‌క్లేవ్, చక్రధర కాలనీ, బాబురెడ్డికాలనీ, లక్ష్మీనగర్, లోటస్‌కాలనీలో విద్యుత్ అంతరాయం ఉంటుందని నాగారం విద్యుత్ ఏఈ కామేశ్వర్‌రావు తెలిపారు.

జవహర్‌నగర్ కార్పొరేషన్‌లో..

జవహర్‌నగర్: బాలాజీనగర్ సబ్‌స్టేషన్ విద్యుత్ ఫీడర్ల మరమ్మతుల కారణంగా బుధవారం జవహర్‌నగర్ కార్పొరేషన్‌లోని పలు ప్రాంతాల్లో విద్యుత్ సరఫరా ఉండదని ఏఈ ఎర్రన్న తెలిపారు. శివాజీనగర్ ఫీడర్ పరిధిలో ఉదయం 10 నుంచి మధ్యాహ్నం 12 గంటల వరకు శ్రీరామ్‌నగర్, శివాజీనగర్, సుక్కమ్మకుంట, విఘ్నేశ్వర కాలనీ, సంతోష్‌నగర్, కళ్యాణ్ సులోచన పలు ప్రాంతాల్లో విద్యుత్ ఉండదని, అదేవిధంగా సాయిబాబానగర్ ఫీడర్ పరిధిలో మధ్యాహ్నం 3 గంటల నుంచి సాయంత్రం 5 గంటల వరకు మార్కెట్‌రోడ్, సిల్వర్‌సీగల్లి, ముత్తుస్వామి కాలనీ, మోహన్‌రావు కాలనీ, వెంకటేశ్వరకాలనీ, భక్తబాయి కాలనీ, వీరభద్ర కాలనీ, ఎక్స్ సర్వీస్‌మెన్ కాలనీ, సుష్మితనగర్, ఆనంద్‌నగర్ కాలనీల్లో విద్యుత్ సరఫరా ఉండదని తెలిపారు.

పలు ఫీడర్ల పరిధిలో..

ఘట్‌కేసర్: మరమ్మతుల కారణంగా 11కేవీ బాలాజీనగర్ ఫీడర్ పరిధిలోని బాలాజీనగర్, గాంధీనగర్, సన్‌షైన్ పార్క్, ఈడబ్ల్యూఎస్ కాలనీ, ద్వారకానగర్‌లో బుధవారం ఉదయం 11 నుంచి 1 గంట వరకు, 11కేవీ ఘట్‌కేసర్ ఫీడర్ పరిధిలోని రాంనగర్, బ్రూక్‌బాండ్ కాలనీ, అంబేడ్కర్‌నగర్ కాలనీ, టీచర్స్ కాలనీ, బుగ్గానగర్, కుమ్మరి బస్తీ, రాఘవేంద్రనగర్, లింగాలకుంటలో మధ్యాహ్నం 3 గంటల నుంచి సాయంత్రం 5 గంటల వరకు విద్యుత్ సరఫరాకు అంతరాయం కలుగుతుందని ఏఈ సతీశ్‌కుమార్ తెలిపారు.

సన్‌రైజ్ చారిటబుల్ ట్రస్ట్ ఆర్థిక సాయం



ఘట్‌కేసర్: అనారోగ్యంతో బాధపడుతున్న బాలాజీనగర్‌కు చెందిన నఫీకు ఎన్ఎఫ్‌సీనగర్ సన్‌రైజ్ చారిటబుల్ ట్రస్ట్ సభ్యులు మంగళవారం రూ.10 వేల ఆర్థిక సాయం చేశారు. పేదరికం కారణంగా చికిత్స పొందేందుకు సాయం అందించాలన్న విన్నపం మేరకు ట్రస్ట్ సభ్యులు ఆస్పత్రికి వెళ్లి సాయం అందజేశారు. కార్యక్రమంలో ట్రస్ట్ సభ్యులు రాజాసతీశ్, వీరారెడ్డి, సుందరరావు, శ్రీకాంత్, అనిల్‌కుమార్‌సింగ్, శ్రీనివాసరావు పాల్గొన్నారు.

ఉపాధి హామీ పనుల్లో జాగ్రత్తలు పాటించాలి



యాద్గార్‌పల్లి చెరువులో ఉపాధి హామీ పనులను పరిశీలించిన ఎంపీడీఓ గ్యామ తదితరులు

కీసర: యాద్గార్‌పల్లి గ్రామంలోని బాపన్‌కుంటలో కొనసాగుతున్న ఎన్ఆర్ఈజీఎస్ పనులను మంగళవారం ఎంపీడీఓ గ్యామ పరిశీలించారు. ఈ సందర్భంగా చెరువులో ఉపాధి హామీ కూలీలు చేపడుతున్న పనులను పరిశీలించి పలు సూచనలు చేశారు. ఎండలు అధికంగా ఉన్న నేపథ్యంలో జాగ్రత్తలు తీసుకోవాలని ఉపాధి హామి కూలీలకు సూచించారు. చెరువుల్లో ఉపాధి హామీ కూలీలు చేపట్టిన పనులను ఎప్పటికప్పుడు కొలతలు వేసి రికార్డు చేయాలని ఉపాధి హామీ సిబ్బందికి సూచించారు.

బ్యాంకు సేవలపై అవగాహన కలిగి ఉండాలి



శామీర్‌పేట్: బ్యాంకు సేవలపై గ్రామీణ ప్రాంత ప్రజలు అవగాహన కలిగి ఉండాలని డీఆర్‌డీఓ సాంబశివరావు అన్నారు. మూడుచింతలపల్లి మండలం ఉద్దమర్రి గ్రామంలో ఏర్పాటు చేసిన కుట్టుమిషన్ కేంద్రాన్ని ఆయన ప్రారంభించారు. అనంతరం ఎస్ఎస్‌టీ ఎన్జీఓ సంస్థ ఆధ్వర్యంలో నిర్వహించిన ఆర్థిక అక్షరాస్యతపై అవగాహన కల్పిస్తున్న ఎన్జీవోను అభినందించారు. సుకన్య సమృద్ధి యోజన పథకంలో భాగంగా 10 ఏళ్లలోపు బాలికలకు పొదుపు ఖాతాలను ప్రారంభించి, 100 శాతం పూర్తి చేయాలని గ్రామ పంచాయతీ అధికారికి సూచించారు. కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శి మోహన్‌సింగ్, బీపీఎం రమేష్, షరీఫా, మహిళ సంఘాల సభ్యులు, గ్రామస్తులు పాల్గొన్నారు.

పశువులు తరలిస్తున్న వారిపై కేసు



ఘట్‌కేసర్: క్రూరంగా పశువులు తరలిస్తున్న వారిపై ఘట్‌కేసర్ పోలీసులు మంగళవారం కేసు నమోదు చేశారు. ఎస్ఐ రామునాయక్ తెలిపిన వివరాలు ఇలా ఉన్నాయి. కొండమడుగు నుంచి లారీలో ఆరు పశువులను క్రూరంగా తరలిస్తుండగా ఓఆర్ఆర్ టోల్‌ప్లాజా వద్ద అదుపులోకి తీసుకున్నారు. పశువులను జియాగూడ గోశాలకు పంపించారు. లారీ సీజ్ చేశారు. ఈ మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు తెలిపారు.

మహిళకు చేయూత

- బడి ప్రారంభం రోజే విద్యార్థులకు దుస్తుల పంపిణీ
- విద్యార్థులకు సరిపడా క్లాత్ పంపిణీ చేసిన టెస్కో
- మహిళా సంఘాల సభ్యులకే దుస్తులు కుట్టే బాధ్యత
- టైలరింగ్ చార్జీ రూ.100కు పెంచాలని వినతి



యూనిఫాం కుట్టు కేంద్రాలను పర్యవేక్షిస్తున్న డీఆర్‌డీఏ సాంబశివరావు

సాక్షి, మేడ్చల్ జిల్లా: మహిళలు ఆర్థిక సాధికారత పొందేలా ప్రభుత్వం ఈ విద్యా సంవత్సరం నుంచి సర్కారు బడుల్లోని విద్యార్థులకు యూనిఫాం కుట్టే బాధ్యతను పొదుపు మహిళా సంఘాలకు అప్పగించింది. ప్రభుత్వ పాఠశాలల్లో చదువుకునే విద్యార్థినీ, విద్యార్థులకు సర్కారు ఉచితంగా దుస్తులను పంపిణీ చేస్తోంది. అయితే.. వాటిని కుట్టే బాధ్యతలను మహిళా సభ్యులకు అప్పగించడంపై ఆయా సంఘాలు ఆనందం వ్యక్తం చేస్తున్నాయి.

503 మంది మహిళలకు ఉపాధి..

మేడ్చల్–మల్కాజిగిరి జిల్లాలోని 507 ప్రభుత్వ పాఠశాలల్లో 89,565 విద్యార్థులు చదువుతుండగా, ఇందులో బాలురు 44,184 మంది బాలికలు 45,381 మంది ఉన్నారు. వీరికి ప్రభుత్వం ఉచితంగా ప్రతి సంవత్సరం యూనిఫాంలను అందిస్తోంది. జిల్లాలో ఇప్పటికే విద్యార్థుల యూనిఫాం(దుస్తుల)కు అవసరమైన క్లాత్‌ను(వస్త్రాన్ని) ప్రభుత్వం కొనుగోలు చేయగా, టెస్కో ద్వారా మహిళా సంఘాలకు సరఫరా చేశారు. జిల్లాలో విద్యార్థులకు సరిపడా క్లాత్ 1,81,719 మీటర్లు 144 మహిళా సంఘాల్లో టైలర్ పనిచేసే వారిగా గుర్తించి 503 మంది మహిళా సభ్యులకు అందజేశారు. ఇందుకోసం డీఆర్‌డీఏ 16 కుట్టు సెంటర్లను ఏర్పాటు చేసింది. ఈ కుట్టు కేంద్రాల ద్వారా పని వేగవంతంగా జరిగేలా నిరంతరం జిల్లా గ్రామీణ అభివృద్ధి సంస్థ అధికారి(డీఆర్‌డీఏ) సాంబశివరావు పర్యవేక్షిస్తున్నారు.

విద్యాసంవత్సరం ప్రారంభంలోనే..

విద్యా సంవత్సరం ప్రారంభం నాటికి విద్యార్థులకు ఉచిత దుస్తులు అందించడానికి ప్రణాళిక రూపొందించిన డీఆర్‌డీఏ విద్యార్థుల దుస్తులను మహిళలు సత్వరమే కుట్టేలా సెంటర్లను మాటరింగ్ చేసేందుకు డీపీఎం, ఏపీఎంలను నియమించారు. ప్రభుత్వం తీసుకున్న ఈ నిర్ణయంతో మహిళలకు ఉపాధి లభించడంతో పాటు విద్యార్థులకు పాఠశాలలు తెరిచే నాటికి యూనిఫాంలు అందనున్నాయి. గతంలో విద్యార్థులకు అందించే దుస్తులు కుట్టే పనులను స్థానిక కాంట్రాక్టర్లకు అప్పగిస్తే.. పాఠశాలలు పునఃప్రారంభమై 4–5 నెలలు గడిచే వరకు కూడా యూనిఫాంలు అందించే వారు కాదు. దీంతో విద్యార్థులు తీవ్ర ఇబ్బందులు పడేవారు. ఈ జాప్యానికి చెక్ పెట్టడంతో పాటు స్థానిక మహిళా సంఘాల సభ్యులకు ఉపాధి కల్పించాలనే లక్ష్యంతో దుస్తులు కుట్టే పనిని మహిళలకు అప్పగించడం పట్ల సంతోషం వెల్లడిస్తున్న మహిళా సంఘాలు ఒక జత యూనిఫాంకు ఇచ్చే టైలరింగ్(కుట్టు) చార్జీ పెంచాలని కోరుతున్నారు. ప్రస్తుతం ఒక జతకిచ్చే టైలరింగ్ చార్జీ రూ.50 సరిపోదని, రూ.100కు పెంచాలని పేర్కొంటున్నారు. ఇదిలా ఉండగా, ప్రభుత్వ నిర్ణయం విజయవంతమైతే వసతి గృహాల విద్యార్థులకు కూడా యూనిఫాంలు కుట్టే బాధ్యతలను కూడా మహిళా సంఘాలకు అప్పగించే అవకాశం ఉన్నట్లు సంక్షేమ శాఖలు పేర్కొంటున్నాయి.

> **పాఠశాల ప్రారంభం రోజే ఇస్తాం**
>
> జిల్లాలోని 507 ప్రభుత్వ పాఠశాలల్లో చదువుతున్న విద్యార్థినీ, విద్యార్థులకు పాఠశాల ప్రారంభం రోజే ఒక జత యూనిఫాం అందిస్తాం. ఇప్పటికే మహిళా సంఘాలకు అప్పగించిన సభ్యులు పాఠశాలలకు వెళ్లి విద్యార్థుల కొలతలు తీసుకుని పూర్తి చేశారు. ప్రభుత్వం నుంచి వచ్చిన యూనిఫాం క్లాత్ విద్యార్థుల సంఖ్య ఆధారంగా పంపిణీ చేశాం. కుట్టు పని కూడా ప్రారంభమైంది.
>
> – ఐ.విజయకుమారి, డీఈఓ, మేడ్చల్–మల్కాజిగిరి జిల్లా

డ్రెస్ డిజైన్ ఇలా..

ఒకటి నుంచి మూడో తరగతి వరకు బాలికలకు ఫ్రాక్‌తో కూడిన యూనిఫాం, 4, 5వ తరగతుల బాలికలకు స్కర్ట్. ఆరు నుంచి 10వ తరగతి చదువుతున్న బాలికలకు పంజాబీ డ్రెస్‌తో పాటు వాస్కోటును ఆకర్షణీయంగా డిజైన్ చేశారు. ఒకటి నుంచి ఏడో తరగతి వరకు చదువుతున్న బాలురకు రెడ్, యాష్ కలర్ చెక్స్ ప్రింటింగ్ షర్ట్, మెరూన్ కలర్ నిక్కర్, 8 నుంచి 10వ తరగతి చదువుతున్న బాలురకు షర్ట్, ప్యాంటు అందించనున్నారు.

ఒక జతకు సన్నద్ధం

ఈ విద్యా సంవత్సరంలో పాఠశాలల ప్రారంభం రోజే విద్యార్థులకు ఒక యూనిఫాం(ఒక జత దుస్తులు) అందించేందుకు జిల్లా విద్యాశాఖ కార్యాచరణ ప్రణాళిక రూపొందించింది. ఈ నేపథ్యంలోనే ముందస్తుగా డీఆర్డీఏ ఎంపిక చేసిన మహిళా సంఘాల సభ్యులు విద్యార్థుల దుస్తుల కొలతల సేకరణ పూర్తి చేయడంతో పాటు కుట్టడం కూడా ప్రారంభించారు.

దారి చూపండి సారూ..

- ప్లాట్లలోకి వెళ్లకుండా ప్రహరీ గోడ నిర్మించారు
- మేడ్చల్ పోలీస్‌స్టేషన్ వద్ద బాధితుల ఆందోళన



మేడ్చల్ పోలీస్‌స్టేషన్ వద్ద ఆందోళన చేస్తున్న ప్లాట్ల బాధితులు

మేడ్చల్‌రూరల్: రూ.లక్షలు వెచ్చించి కొనుగోలు చేసిన స్థలానికి ప్రస్తుతం దారి లేకుండా చేసి అక్రమంగా ప్రహరీ గోడ ఏర్పాటు చేసి తమను ఇబ్బందులకు గురిచేస్తున్న స్థల యాజమానిపై చర్యలు తీసుకొని తమకు దారి చూపాలంటూ పలువురు ప్లాట్ల కొనుగోలుదారులు మేడ్చల్ పోలీస్‌స్టేషన్ వద్ద మంగళవారం ఆందోళన చేశారు. వివరాల్లోకి వెళితే మేడ్చల్ పట్టణంలోని గౌడవెల్లి రోడ్డులో సర్వే నంబర్ 1000, 1001, 1015లలో గల 6 ఎకరాల విస్తీర్ణంలో ఆరేళ్ల క్రితం వెంచర్ చేసి 118 ప్లాట్లు చేయగా తాము అందులో కొనుగోలు చేశామని, అప్పట్లో వెంచర్ నిర్వాహకులైన ఏర్పుల హరిప్రసాద్ కుటుంబం తమ స్థలానికి దారిచూపి ఓ కంపెనీతో ఎంఓయూ చేసుకుని ప్లాట్లుగా మార్చడంతో తాము రూ.లక్షలు వెచ్చించి ప్లాట్లు కొనుగోలు చేశామని, ప్లాట్ల కొనుగోలు సమయంలో దారి చూపిన సదరు డెవలపర్స్, భూ యజమానులు ప్రస్తుతం ఆ స్థలానికి దారి లేదంటూ ప్రహరీ గోడను అడ్డుగా పెట్టారని తెలిపారు. హరిగోపాల్ అనే వ్యక్తి గతంలో ఓ సంస్థ ద్వారా తమకు ప్లాట్లు విక్రయించి, ఇప్పుడు అదే స్థలానికి దారి లేదంటూ అడ్డుగోడ పెట్టడం ఏంటని ప్రశ్నించారు. ఈ విషయంపై బాధితులమైన 118 మంది మేడ్చల్ పోలీసులను గతంలో ఆశ్రయించి ఫిర్యాదు చేయగా వారు కేసు నమోదు చేశారని తెలిపారు. సదరు హరిప్రసాద్ ఒక్కో ప్లాట్ యజమాని రూ.2 లక్షలు ఇవ్వాలని డిమాండ్ చేస్తున్నారని, కాదని చెబితే ఆ స్థలంలోకి తమను వెళ్లనీయడం లేదని బాధితులు మేడ్చల్ పోలీస్ స్టేషన్ వద్ద ఆందోళన నిర్వహించారు.

శ్రీవారి బ్రహ్మోత్సవాల పోస్టర్ ఆవిష్కరణ



వెంకటాపూర్‌లో బ్రహ్మోత్సవాల పోస్టర్ ఆవిష్కరిస్తున్న చైర్మన్ వేణుగోపాల్, కమిటీ సభ్యులు

ఘట్‌కేసర్: వెంకటాపూర్ బాలాజీ వేంకటేశ్వర స్వామి ఆలయం ఆవరణలో చైర్మన్ ఉదారి వేణుగోపాల్‌ముదిరాజ్ ఆధ్వర్యంలో బ్రహ్మోత్సవాల పోస్టర్స్‌ను మంగళవారం ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఈ నెల 22 నుంచి 26 వరకు వరకు బ్రహ్మోత్సవాలు జరుగుతాయన్నారు. అందులో భాగంగా 23న అలివేలుమంగ సహిత శ్రీబాలాజీ వేంకటేశ్వర స్వామి వారి కల్యాణం, 24న గరుడసేవ, 25న రథోత్సవం, 26న సామూహిక సత్యనారాయణ వ్రతం ఉంటుందన్నారు. బ్రహ్మోత్సవాల నిర్వాహణకు అన్ని ఏర్పాట్లు పూర్తి చేశామని, భక్తులు అధిక సంఖ్యలో భక్తులు పాల్గొనాలని కోరారు. కార్యక్రమంలో ఆలయ కమిటీ సభ్యులు నవీన్‌కుమార్‌ముదిరాజ్, శంకర్‌ముదిరాజ్, లింగంముదిరాజ్, రామకృష్ణారెడ్డి, నాయకులు శ్రీనివాస్‌ముదిరాజ్, బాలరాజ్‌గౌడ్, వెంకటేశ్‌గౌడ్, బాలరాజ్‌ముదిరాజ్, సుధాకర్‌ముదిరాజ్, ప్రభాకర్‌ముదిరాజ్, సురేశ్‌ముదిరాజ్, కృష్ణముదిరాజ్ పాల్గొన్నారు.

కలుషిత నీటిని మళ్లించాలని కలెక్టర్‌కు వినతి



కలెక్టర్‌కు వినతి పత్రం అందజేస్తున్న ఎదులాబాద్ మత్స్యకారులు

ఘట్‌కేసర్: జవహర్‌నగర్ డంపింగ్ యార్డ్ కలుషిత నీరు, చెర్లపల్లి పారిశ్రామిక వ్యర్థాలు ఎదులాబాద్ లక్ష్మీనారాయణ చెరువులో కలవకుండా ఘనాపూర్ మీదుగా మూసీనదిలోకి మళ్లించాలని ఎదులాబాద్ మత్స్యకారులు జిల్లా కలెక్టర్ కార్యాలయంలో మంగళవారం వినతి పత్రం అందజేశారు. కలుషిత నీటి కారణంగా 700 మత్స్యకార కుటుంబాలు, వెయ్యి అన్నదాతల కుటుంబాలు జీవనోపాధి కోల్పోతాయని లేఖలో తెలిపారు. డంపింగ్ యార్డ్ మురుగు నీరు ఎరిమల్లే వాగు ద్వారా చెరువులోకి చేరడంతో సుమారు 30 టన్నుల చేపలు మృత్యువాత పడ్డాయన్నారు. చెరువు పరిసర ప్రాంతాల్లో భూగర్భ జాలాలు కాలుష్యమై ప్రజల అనారోగ్యానికి ప్రమాదం ఏర్పడుతోందన్నారు. ట్రీట్‌మెంట్ ప్లాంట్ ద్వారా కలుషిత నీటిని శుద్ధి చేసి, లక్ష్మీనారాయణ చెరువులోకి వదలాలని ఎదులాబాద్ మత్స్యకారులు కోరారు.

ఘనంగా గోదాదేవి కల్యాణం

పోచారం: యంనంపేట్‌లోని శ్రీరంగనాథ స్వామి దేవస్థానంలో 16వ వార్షిక బ్రహ్మోత్సవాలు జరుగుతున్నాయి. ఇందులో భాగంగా మంగళవారం పద్మావతి గోదాదేవి సహిత వేంకటేశ్వరస్వామి కల్యాణ మహోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. అనంతరం భక్తులకు అన్నప్రసాద వితరణ చేశారు.

ఇస్మాయిల్‌ఖాన్‌గూడలో..

పోచారం మున్సిపాలిటీ పరిధిలోని ఇస్మాయిల్‌ఖాన్‌గూడలో శ్రీలక్ష్మీనరసింహస్వామి దేవతా సహిత శ్రీరేణుకా ఎల్లమ్మదేవి త్రిరాత్రోత్సవం జరిగింది. కార్యక్రమంలో భాగంగా మంగళవారం శ్రీలక్ష్మీనరసింహ స్వామి కల్యాణంతో పాటు శ్రీరేణుకా ఎల్లమ్మ జమదగ్ని కల్యాణోత్సవం నిర్వహించారు. ఉత్సవంలో పాల్గొన్న భక్తులకు అన్నదానం చేశారు.



చౌదరిగూడలో అక్రమ కట్టడాల కూల్చివేత



చౌదరిగూడలో అక్రమ కట్టడాల కూల్చివేయిస్తున్న కార్యదర్శి శశిధర్

ఘట్‌కేసర్: చౌదరిగూడలో అక్రమంగా నిర్మించిన పలు కట్టడాలను పంచాయతీ కార్యదర్శి శశిధర్ జేసీబీ సాయంతో మంగళవారం కూల్చివేయించారు. గ్రామంలోని వెంకటాద్రి టౌన్‌షిప్ సాయిరాం నగర్ కాలనీలో అనుమతి లేకుండా నిర్మించిన కట్టడం, సర్వే నంబర్ 869లోని ప్రభుత్వ భూమిలో పలు కట్టడాలను కూల్చివేశారు. కార్యదర్శి మాట్లాడుతూ అనుమతి లేని కట్టడాలు, ప్రభుత్వ భూమిలో నిర్మించిన వారు ఎంతటి వారైనా ఉపేక్షించే లేదని హెచ్చరించారు.

కరాటేలో ప్రతిభ చాటిన విద్యార్థులు

బోడుప్పల్: గోవా యూనివర్సల్ 369 షోటోకాన్ కరాటే సంస్థ నిర్వహించిన గోవా మెగా కప్ ఇంటర్నేషనల్ కరాటే చాంపియన్‌షిప్‌లో బోడుప్పల్‌కు చెందిన పలువురు విద్యార్థులు ప్రతిభ చాటారు. ఈ సందర్భంగా ఆర్ఎస్ఎస్ కాయ్ ఫౌండర్, డైరెక్టర్ మాస్టర్ నగేష్ మాట్లాడుతూ బోడుప్పల్‌కు చెందిన 19 మంది విద్యార్థులు కటాస్, స్పారింగ్ విభాగాల్లో ప్రతిభ కనబర్చి గోల్డ్, సిల్వర్ మెడల్స్ సాధించారన్నారు. వారిలో యశస్విని, సాయిప్రియ, ప్రియాంక, సహస్ర తేజు, హర్షిని, భవన్‌కుమార్, ఉజ్వల, అదితునందన్, సంజన, తేజస్వి, ప్రణవి, సహస్రాచ్, భువన తేజ, భానుప్రకాశ్, కార్తీక్, యశ్వంత్, రాము గోల్డ్ మెడల్స్ సాధించినట్లు వెల్లడించారు. రిత్విక్, గౌతమ్ సిల్వర్ మెడల్స్ సాధించినట్లు తెలిపారు. ఆర్ఎస్ఎస్ కాయ్ ఫౌండర్ ప్రధాన కార్యదర్శి నవీన్ కుమార్, కరాటే లేడీ కోచ్ లావణ్య మెడల్స్ సాధించిన విద్యార్థులను అభినందించారు.

టీఎస్ స్థానంలో టీజీ అమలు చేయాలి

సాక్షి, మేడ్చల్ జిల్లా: టీఎస్ స్థానంలో టీజీ అమలు చేయాలని రాష్ట్ర ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేసిన నేపథ్యంలో మేడ్చల్–మల్కాజిగిరి జిల్లాలోని అన్ని శాఖల ఉన్నతాధికారులు తక్షణమే అమలు చేయాలని కలెక్టర్ గౌతమ్ ఆదేశించారు. 'టీఎస్' స్థానంలో 'టీజీ'ని వినియోగించేందుకు కేంద్రం అనుమతిస్తూ గెజిట్ జారీ చేసిన దృష్ట్యా.. రాష్ట్ర ప్రభుత్వం నుంచి ఉత్తర్వులు వచ్చాయన్నారు. జిల్లాలో ఇకపై అన్ని ప్రభుత్వ కార్యాలయాలు, సంస్థలు, ఏజెన్సీలు, పబ్లిక్ సెక్టార్ యూనిట్లు, ఏజెన్సీలు, స్వయం ప్రతిపత్తి గల(అటానమస్) సంస్థలు, కార్పొరేషన్లు, వెబ్‌సైట్లు, ఆన్‌లైన్ ప్లాట్‌ఫామ్‌లు ఏదైనా ఇతర అధికారిక కమ్యూనికేషన్లు సైతం తెలంగాణ కోడ్ 'టీఎస్' బదులుగా 'టీజీ' వాడాలని కలెక్టర్ కోరారు. లెటర్ హెడ్స్, రిపోర్టులు, నోటిఫికేషన్లు, అధికారిక వెబ్‌సైట్లు, ఆన్‌లైన్ జీవోలు, ఇతర అధికారిక కమ్యూనికేషన్లపై టీఎస్ స్థానంలో టీజీగా మార్చాలని పేర్కొన్నారు. ప్రభుత్వ శాఖల ద్వారా నిర్వహించే ఉత్తర, ప్రత్యుత్తరాల్లో టీఎస్‌కు బదులు టీజీ రాయాలని ఆయన సూచించారు.

యువతి అదృశ్యం

మేడ్చల్‌రూరల్: ఇంట్లో ఎవరూ లేని సమయంలో ఇంటి నుంచి వెళ్లిన యువతి అదృశ్యమైన సంఘటన మేడ్చల్ పోలీస్‌స్టేషన్ పరిధిలో చోటు చేసుకుంది. ఎస్ఐ మురళీధర్ తెలిపిన వివరాల ప్రకారం ఒరిస్సా రాష్ట్రానికి చెందిన తృప్తి రంజన్ కొంతకాలంగా మండలంలోని రాయిల్‌పూర్‌లో కుటుంబంతో కలిసి నివాసం ఉంటూ స్థానికంగా కూలి పనిచేస్తూ జీవనం సాగిస్తున్నాడు. మంగళవారం ఉదయం రంజన్ బిస్వాల్ దంపతులు కూలీ పనులకు వెళ్లి సాయంత్రం తిరిగి ఇంటికి చేరుకోగా కుమార్తె స్వీటి బిస్వాల్(16) కనిపించలేదు. పలుచోట్ల వెతికినా ఆచూకీ లభ్యం కాకపోవడంతో మేడ్చల్ పోలీసులను ఆశ్రయించారు. ఈ మేరకు పోలీసులు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నారు.

వైభవంగా లక్ష్మీనర్సింహ స్వామి జయంత్యుత్సవం



గౌతంనగర్: గౌతంనగర్ డివిజన్ పరిధిలోని జయగిరి లక్ష్మీనర్సింహ స్వామి జయంతి మహోత్సవాలను మంగళవారం భక్తిశ్రద్ధలతో వైభవంగా నిర్వహించారు. స్వామికి పంచామృత అభిషేకం, అంకురార్పణ, విశ్వక్షేన పూజలు నిర్వహించారు. బుధవారం లక్ష్మీనర్సింహస్వామి కల్యాణోత్సవం అనంతరం అన్నదాన కార్యక్రమం, సాయంత్రం పల్లకి సేవ నిర్వహించనున్నట్లు ఆలయ ఈఓ రమాదేవి తెలిపారు. కార్యక్రమంలో ఆలయ కమిటీ సభ్యులు, స్థానిక భక్తులు పాల్గొన్నారు.

రాజీవ్ గాంధీకి ఘన నివాళి



డబిల్‌పూర్‌లో రాజీవ్ గాంధీకి నివాళులర్పిస్తున్న కాంగ్రెస్ నాయకులు



మేడ్చల్‌లో రాజీవ్ గాంధీకి నివాళులర్పిస్తున్న కాంగ్రెస్ నాయకులు

మేడ్చల్: భారత రత్న, దివంగత మాజీ ప్రధాని రాజీవ్ గాంధీ వర్ధంతి సందర్భంగా మండలంలోని పలు గ్రామాల్లో కాంగ్రెస్ శ్రేణులు ఆయనకు నివాళులర్పించారు. మండలంలోని డబిల్‌పూర్, గౌడవెల్లి తదితర గ్రామాల్లో కాంగ్రెస్ శ్రేణులు ఆయన విగ్రహానికి, చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. కార్యక్రమంలో కాంగ్రెస్ మండల అధ్యక్షుడు రమణారెడ్డి, మాజీ సర్పంచులు సురేందర్, సంజీవ, మాజీ ఎంపీటీసీ హేమలత నాయకులు పాల్గొన్నారు.

గుండ్లపోచంపల్లి మున్సిపాలిటీలలో..

మేడ్చల్‌రూరల్: మేడ్చల్, గుండ్లపోచంపల్లి మున్సిపాలిటీలలో రాజీవ్ గాంధీ విగ్రహాలు, చిత్రపటాలకు కాంగ్రెస్ శ్రేణులు నివాళులర్పించారు. కార్యక్రమంలో మున్సిపల్ పార్టీ అధ్యక్షుడు శ్రీనివాస్‌రెడ్డి, కౌన్సిలర్లు కొడె మహేశ్, చాపరాజు, నాయకులు సత్యనారాయణ, నాగరాజు ముదిరాజ్, రాకేశ్, శ్రీధర్, శశిధర్‌రెడ్డి, సందీప్, శ్రీనివాస్, సంతోష్ తదితరులు పాల్గొన్నారు.

దేశంలో శాస్త్ర సాంకేతికత అభివృద్ధి

ఘట్‌కేసర్: దేశంలో సాంకేతిక రంగాన్ని అభివృద్ధి చేసిన ఘనత మాజీ ప్రధాని దివంగత రాజీవ్‌గాంధీకే దక్కిందని కాంగ్రెస్ బీ బ్లాక్ అధ్యక్షుడు మహేశ్‌గౌడ్, మాజీ సర్పంచ్ గోపాల్‌రెడ్డి, మున్సిపల్ అధ్యక్షప్రధాన కార్యదర్శి ముత్యాలు యాదవ్, రాధాకృష్ణముదిరాజ్ అన్నారు. మంగళవారం ఘట్‌కేసర్, ఘనాపూర్‌లో దివంగత రాజీవ్ గాంధీ వర్ధంతిని నిర్వహించారు. కౌన్సిలర్లు మల్లేశ్, రవీందర్, మహిళా కాంగ్రెస్ రాష్ట్ర కార్యదర్శి అనిత, మత్స్యేందర్‌రెడ్డి, సుధాకర్‌రెడ్డి, వెంకటేశ్‌ముదిరాజ్, అంజిరెడ్డి, ప్రభాకర్‌రెడ్డి, నాగరాజ్‌ముదిరాజ్, ఆంజనేయులుయాదవ్, జంగారెడ్డి, మల్లేశ్‌యాదవ్, చిత్తారియాదవ్, రూప్‌సింగ్, మమతగౌడ్, సత్తయ్యగౌడ్, శంకర్‌గౌడ్, సురేశ్‌నాయక్, రాజుగౌడ్ పాల్గొన్నారు.



ఘట్‌కేసర్‌లో రాజీవ్‌గాంధీకి నివాళులర్పిస్తున్న కాంగ్రెస్ నాయకులు



ఘనాపూర్‌లో నాయకులు మహేశ్‌గౌడ్, గోపాల్‌రెడ్డి తదితరులు



దమ్మాయిగూడ మున్సిపాలిటీలో రాజీవ్‌గాంధీ వర్ధంతి కార్యక్రమం



కండ్లకోయలో నివాళులర్పిస్తున్న నాయకులు

దేశం కోసం ఎన్నో త్యాగాలు చేసిన రాజీవ్ గాంధీ

కీసర: రాజీవ్‌గాంధీ వర్ధంతిని నాగారం మున్సిపాలిటీతో పాటు కీసర మండలంలోని వివిధ గ్రామాల్లో మంగళవారం ఘనంగా నిర్వహించారు. దేశం కోసం ఆయన చేసిన సేవలు, త్యాగాన్ని గుర్తుచేసుకున్నారు. టీపీసీసీ రాష్ట్రకార్యదర్శి గోగుల సరితావెంకటేష్, దమ్మాయిగూడ మున్సిపల్ పట్టణ కాంగ్రెస్ కమిటీ అధ్యక్షుడు ముప్పు రామారావు, నాగారం మున్సిపల్ కాంగ్రెస్ కమిటీ అధ్యక్షుడు ముప్పు శ్రీనివాస్‌రెడ్డి, కీసర మండల అధ్యక్షుడు కోల కృష్ణాయాదవ్, వర్కింగ్ ప్రెసిడెంట్లు సామల శ్రీనివాస్‌రెడ్డి, రామిడి విజయ్‌రెడ్డి, నల్లోల కుమార్, మున్సిపల్ వైస్ చైర్మన్ బండారి మల్లేష్‌యాదవ్, మాదిరెడ్డి నరేందర్‌రెడ్డి, కౌన్సిలర్లు పాండాల అనురాధ, ముప్పు శ్రీలత, వెంకటేష్, కాంగ్రెస్ నేతలు సామల సంజీవరెడ్డి, జూపల్లి శోభారాణి, నర్మదపరశురాం, శ్రీకాంత్‌రెడ్డి, వెంకట్‌రెడ్డి, గౌస్‌బాయ్, సోమేశ్, శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.